# పచ్చదనం... పచ్చదనమే

**పచ్చని పొలాలు...** చెట్లు ప్లాట్లయిపోతున్నాయనీ... వనాలు మాయమై కాంక్రీటు కీకారణ్యాలు వెలుస్తున్నాయనీ... అందుకే ఎండలిలా మండిపోతున్నాయనీ... ఇందులో రియల్ ఎస్టేట్ పాత్ర ఉందని అభియోగాలు మోపేవారు ఇక అ ప్రాయం మార్చుకోక తప్పదు. రియల్టీ కూడా నేడు పర్యావరణ ప్రాధాన్యం గుర్తించింది. అలాగని... వెంచర్లో కొన్ని మొక్కలు నాటడానికీ, లాన్లు వేయటానికే పరిమితం అవుతున్నారనుకుంటే పొరపాటు. నిర్మాణం నుంచి నివాసం వ గ్రీన్‌హోం కాన్సెప్ట్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకు నిదర్శనం సత్యవాణీ గ్రీన్‌హోమ్స్. రియల్టీలో సరికొత్త ట్రెండ్ గ్రీన్‌హోమ్స్ గురించి సాక్షి రియల్టీ పాఠకులకు వివరిస్తున్నారు... సత్యవాణీ గ్రీన్‌హోమ్స్ ఎండీ పి. సూర్యప్రకాష్.



పి. సూర్యప్రకాశ్
మేనేజింగ్ డైరెక్టర్
సత్యవాణీ గ్రీన్ హోమ్స్

ఫ్యాక్టరీలే కాదు... మన ఇళ్లు కూడా కాలుష్య కారకాలే! ఆశ్చర్యపోకండి.. ఇది నిజంగా నిజం. 200 చదరపు గజాల స్థలంలో 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో కట్టిన ఇంటివల్ల ఏటా సగటున 600 టన్నుల కార్బన్ విడుదల అవుతుందని అంచనా. ఎలా? ఇళ్లల్లో సగటున ఏటా 6 కిలోవాట్ అవర్ల విద్యుత్తు వినియోగం అవుతుందని అంచనా. ఏటా ఇంత మొత్తంలో విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రక్రియలో 600 టన్నుల కార్బన్ గాలిలో కలిసిపోయి మనని ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. కరెంటు వినియోగాన్ని ఎంత తగ్గిస్తే, అంత కాలుష్యాన్ని తగ్గించినట్లే లెక్క. దీనికి అదనంగా సోలార్,విండ్ ఎనర్జీ, బయోగ్యాస్ లాంటి వాటిని ఉపయోగించామనుకోండి... మరింతగా తగ్గించవచ్చు. ఇల్లయినా, అపార్ట్‌మెంట్ అయినా నిర్మాణానికి సిమెంటు,స్టీలు, టైల్స్ లాంటివి ఉపయోగించాల్సిందే.

వీటి తయారీకి పెద్ద మొత్తంలో ఇంధనం అవసరం. నిర్మాణ సమయంలో పెద్ద ఎత్తున సామగ్రి వృథా అవుతుంది. ట్రక్కుల్లో ఐదంతా చెత్తకింద బయట పారబోయటం మనం చూస్తూ ఉంటాం. దీని వృథాను అరికట్టడం ద్వారా పరోక్షంగా పర్యావరణానికి దోహదం చేసినవాళ్లం అవుతాం. మా గ్రీన్‌హోమ్స్ కాన్సెప్ట్ వృథాను అరికట్టడం నుంచే ప్రారంభం అవుతుంది. అంతే కాదు... నిర్మాణానికి సాధ్యమైనంత ఎక్కువగా రీసైకిల్డ్ కంటెంట్ ఉన్న ఉత్పత్తులను ఉపయోగిస్తాం. టైల్స్, పెయింట్లు ఇందుకు ఉదాహరణ. ఒకప్పుడు వంద అడుగులకే నీళ్లు పడే చోట నేడు వెయ్యి అడుగులకు బోరు వేస్తే కానీ చుక్క రాలటం లేదు. పరిస్థితి దిగజారకుండా ఉండటానికి ఇంకుడుగుంతలు, రీఛార్జింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్న నిబంధనలు ఉన్నాయనుకోండి. అయితే వీటిని తూ.చ. తప్పకుండా పాటించే వారే అరుదు. రీ ఛార్జింగ్ ద్వారా కనీసం 40 శాతం నీటిని పొదుపు చేయవచ్చునని నిరూపించబోతున్నాం.

## చెత్తేకదా అనుకోవద్దు..

అన్ని రకాల చెత్తలను కలిపి పారబోయటం వల్ల కూడా కార్బన్ వెలువడటానికి కారణం అవుతున్నాం. ఇందులో కాగితాలు, ప్లాస్టిక్, బట్టలు, కుళ్లిన ఆహారపదార్థాలు ఇలా ఎన్నో ఉంటాయి. చెత్త నుంచి కాగితాలు, ప్లాస్టిక్‌ను వేరు చేసి ఉపయోగించటానికి, మిగిలిన పదార్థాలను కంపోస్ట్ తయారీకి వాడేందుకు మా వెంచర్లలో ఏర్పాట్లు ఉంటాయి. సిమెంటు తయారీకి పెద్ద ఎత్తున బొగ్గు, విద్యుత్తు అవసరం. వీటి వల్ల మళ్లీ కాలుష్యం తప్పదు. సిమెంటు వినియోగాన్ని తగ్గిస్తే కాలుష్యాన్ని తగ్గించినట్లే.

విద్యుదుత్పత్తి కేంద్రాల్లో ...స్టీల్ ప్లాంట్ల నుంచి పెద్ద ఎత్తున ఫ్లయాష్, శ్లాగ్ వస్తుంది. సిమెంటులో 20 శాతం వరకూ వీటిని కలిపి వాడటానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. ప్రపంచంలో అతిపెద్ద టవర్ బుర్జ్ దుబాయ్‌లో 66 శ్లాగ్, ఫ్లయాష్ వాడిన విషయం మర్చిపోరాదు. ఫ్లయాష్, శ్లాగ్ అంటే బూడిదని అనుకోవద్దు. సిలికా పాళ్లు ఎక్కువగా ఉన్నదాన్నే ఉపయోగిస్తాం. సిలికా వల్ల మంచి పట్టు ఏర్పడుతుంది. సిమెంటు కాంక్రీటు క్వాలిటీ మెరుగుపడుతుంది. మీ కలల సౌధం దశాబ్దాలు అయినా చెక్కుచెదరకుండా నిలుస్తుంది. సాధ్యమైనంత ఎక్కువగా సహజసిద్ధమైన వెలుతురు వచ్చేలా విల్లాలు, అపార్ట్‌మెంట్లను డిజైన్ చేస్తున్నాం. వేడి నుంచి కాపాడేలా విండో ప్యానెల్స్, గోడలు నిర్మిస్తాం. ఎయిర్ కండీషనర్లకు బదులుగా ఎయిర్ కూలర్లు ఉపయోగించేలా ప్రోత్సహిస్తాం. ఇందు కోసం సెంట్రల్ వాటర్ కూల్డ్ ఎయిర్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తాం. ఎక్కువ కరెంటు కాల్చేసే ఎలక్ట్రిక్ గీజర్లకు బదులుగా సోలార్ గీజర్లు అమరుస్తాం. బల్బుల విషయంలోనూ ఇదే జాగ్రత్త తీసుకుంటున్నాం. సాధారణ రకాలుగా బదులుగా కరెంటును పొదుపు చేసే ఎల్ఈడీలు వాడుతాం. ఎవరికి వారు ప్రతి ఇంట్లోనూ వాషింగ్ మెషిన్లలో బట్టలు ఉతకటం వల్ల నీరు ఎక్కువ వృథా అవుతుంది. పైగా డిటర్జెంట్లు ఎక్కువగా ఉన్న మురికి నీటిని ట్రీట్ చేయటం కూడా కష్టమే. దీనికి విరుగుడుగా మా నాలుగు రెసిడెన్షియల్ వెంచర్లలో సామూహిక లాండ్రీ సదుపాయాలు ఏర్పాటు చేయబోతున్నాం. ఇక్కడ బట్ట ఇస్త్రీకి కూడా సోలార్ ఎనర్జీనే ఉపయోగిస్తాం.

## పచ్చని బాటతో పొదుపు

పర్యావరణానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎవ్వరినీ మేము బలవంతం చేయబోము. స్వచ్ఛందంగా ఎవరికి వారు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తాం. ఉదాహరణకు, 'గ్రీన్ అఫిడవిట్'పై సంతకం చేసి అందులోని నిబంధనలకు కట్టుబడ్డ వారికి మేము ఇచ్చే రాయితీ ఏంటో తెలుసా? ఏటా రూ. 18,000 విలువైన కరెంటు బిల్లులను మేమే భరిస్తాం. బట్టలు ఉతకటానికి డిటర్జెంటు ఉపయోగించకపోవటం, ఓజోన్ పొరను ఛిద్రం చేసే సీఎఫ్‌సీ లేని ఫ్రిజ్‌లు మాత్రమే వాడటం లాంటి కొన్ని నిబంధనలు పాటించాలి. చాలా మంది పర్యావరణ అనుకూల, గ్రీన్ బిల్డింగ్స్ అంటే ఖర్చు ఎక్కువ అని అనుకుంటారు. ఇది నిజం కాదు. మంచి ప్లానింగ్‌తో పద్ధతిగా చేస్తే మామూలు నిర్మాణాలకు అయ్యే ఖర్చుతోనే సరిపెట్టవచ్చు. పర్యావరణానికి కట్టుబడే కస్టమర్లకు మేము ఇచ్చేది కూడా ఎక్కడ్నుంచో తెచ్చి కాదు. ఆధునిక టెక్నాలజీ అనుసరించటం ద్వారా మేము పొదుపు చేసిందే కస్టమర్లకు అందిస్తున్నాం. వచ్చే అయిదేళ్లలో 5,000 ఇళ్లు, ఫ్లాట్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.



**సత్యవాణీ గ్రీన్‌హోమ్స్ కంపెనీ** కొం
బేగంపేటల వద్ద గ్రీన్ అపార్ట్‌మెంట్లు నిర్మి
ఉప్పల్-వరంగల్ హైవేపై అన్నోజిగూ
హోరైజ్ టవర్స్ ప్రాజెక్టుకు శ్రీకారం చు
నర్సాపూర్ హైవేపై గోగిల్లాపూర్ వద్ద
నిర్మిస్తోంది.